తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ శనివారం, 08 జూన్ 2024 పేజీల్-12

# కులగణన చేయాలని మోడీని కోరుతా

## అవసరమైతే ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలుస్తా మాజీ ఎంపి విహెచ్ వెల్లడి



**హైదరాబాద్,జూన్7:** కులగణన చేపట్టాలని ప్రధాని మోడీని కోరుతానని కాంగ్రెస్ సీనియర్ నేత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హన్మంతరావు అన్నారు. ఈ మేరకు ఢిల్లీకి వెళ్లి మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి కులగణన చేయాలని డిమాండ్ చేస్తానని వి.హనుమంతరావు అన్నారు.కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ గెలవడంతో మరోసారి మోదీకి ప్రజలు అవకాశం ఇచ్చారని.. ఓటర్ల తీర్పును గౌరవిస్తామన్నారు. మోదీ ఓబీసీ ప్రధాని కానీ బడుగు బలహీనర్గాల సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు. రిజర్వేషన్‌లో 50 శాతం సిలింగ్ ఎత్తివేస్తామని అన్నారన్నారు. ఈరోజు ఎన్డీఏ కూటమి కీ రోల్‌లో జేడీయూ అధినేత నితీష్ కుమార్, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఉన్నారని

మిగతా 2లో..

## తెలంగాణలో నైరుతి ప్రభావంతో
# భారీ వర్షాలు

## వివిధ ప్రాంతాల్లో పిడుగుపాటు.. 9మంది మృత్యువాత

**హైదరాబాద్,జూన్7:** తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పిడుగుపాటుకు 9మంది మృతి చెందారు. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలకు ఒక్క మెదక్ జిల్లాలోనే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. నైరుతి రుతు పవనాల ప్రభావంతో?. తెలంగాణ మొత్తం మీద ఉరుములు పిడుగులతో కూడిన వానలు పడటంతో, ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పిడుగుపాటుతో నలుగురు మరణించారు. మెదక్ జిల్లా హవేళిఘన్‌పూర్ మండలంలోని శమ్నాపూర్ గ్రామానికి చెందిన శేట్టిబోయిన సిద్దయ్య (51), వొడంగుల నందు (22) దగ్గరలోని అడవిలోకి బుధవారం సాయంత్రం పొయ్యిల కట్టెలు తేవడానికి వెళ్లారు.

మిగతా 2లో..





## తొలకరి వర్షం జల్లు పలకరింపుతో
# రైతుల్లో ఉత్సాహం

### వరునుడి కరుణతో పనుల్లో వేగం

- కాడెద్దులు కట్టి దుక్కిని దున్ని..
- చెలకల్లో మొదలైన పనులు
- ఎరువులు చేరవేస్తున్న యువకులు
- వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన కూలీలు

**రాయపోల్ జూన్ 7 ( ప్రజా జ్యోతి):**
నాగేటి సాలల్లో నా తెలంగాణా.. నా తెలంగాణా.. నవ్వేటి బతుకుల్లో నా తెలంగాణా.. నా తెలంగాణ.. గూడు కడితె వానొచ్చునంటా.. బురద పొలమూదున్ని మురిసెను రైతు, అన్న తెలంగాణ ఉద్యమ గాణం గుర్తుకొస్తున్నది. ఆ విధంగానే వరద గూడు కట్టంది. రాష్ట్ర వ్యాప్తంగా వర్షం కురవడంతో దీంతో రైతుల్లో ఉత్సాహం నిండింది. జూన్ మొదటి వారంలోనే వర్షాలు కురవడంతో దుక్కులను చదును చేసే పనిలో రైతు కూలీలు నిమగ్నమయ్యారు. వరునుడి కరుణతో వ్యవసాయ పనుల్లో వేగం పుంజుకొంది. దుక్కిని దున్ని చదును చేస్తున్నారు. మండలంలోని పంట సాగు చేస్తున్న రైతులు మండల వ్యాప్తంగా 20483ఎకరాల చెలక సాగులోకి రానుందని వ్యవసాయ అధికారులు వెల్లడిస్తున్నారు. వర్షాధార పంటలు 16376 ఎకరాలు మండల పరిధిలోని పత్తి మొక్కజొన్న పంటలను మండలంలోని సాగు చేస్తున్నారని వ్యవసాయ అధికారులు తెలిపారు నీటిపారుదల తో పండించే పంటలు వరి సాగు నాలుగు వేల ఒక వంద ఏడు ఎకరాల భూమిలో వరి సాగు చేస్తున్నారని అన్నారు పాటుగా చెరువు ఆయకట్టుతో పాటు బోరు బావుల వద్ద సైతం నారు పోసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ సీజన్‌లో ముందుగానే వరుణదేవుడు కరుణించడంతో పంటలు బాగా పండుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందుకు దగ్గట్టుగా

మిగతా 2లో..

## ఆస్తిపన్ను
# మదింపు..
## వాటర్ బిల్లులపై నజర్

### ఆదాయాన్ని సమకూర్చేందుకు జిహెచ్ఎంసి కసరత్తు

**హైదరాబాద్,జూన్7:**
ఆస్తులు, భవనాల సమగ్ర సర్వే చేయాలని జిహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్తి, నీరు, ఇతర పన్నులను సంబంధించి సమర్ధవంతంగా రికవరీ చేయడానికి.. డిఫాల్టర్లను మెరుగ్గా ట్రాకింగ్ చేయడానికి జీఎస్ఐ ఆధారిత సర్వేకు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా.., ప్రతీ ఎ÷-లాట్, భవనం యొక్క సరిహద్దులను తెలుసుకోవడానికి

మిగతా 2లో..



# కులగణన చేయాలని మోడీని కోరుతా

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. మోదీ వారికి అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. బీహార్‌లో నితీష్ కులగణన చేస్తే 67 శాతం రిజర్వేషన్ బీసీలకు వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ చేసిన ఆలోచనను మోదీ కొనసాగించాలని కోరారు. ఓబీసీ కన్వీనర్‌గా తాను ఉండి రిజర్వేషన్ పెంచాలని మోదీని గతంలో కోరానని గుర్తుచేశారు. ఐఐటీలో కూడా రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని.. బిల్ పాస్ అయిందని తెలిపారు. మాండల్ కమిషన్ వచ్చింది కానీ బీసీలు చట్ట సభల్లో డబుల్ డిజిట్ కూడా దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నితీష్, చంద్రబాబులు కూడా అన్ని రాష్ట్రాల్లో కుల గణన చేయాలని మోదీని కోరాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు అవుతున్న బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలో కులగణన తర్వాత లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తే.. బీసీలకు మేలు జరుగుతుందని.. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కొంత ఆలస్యమైన కులగణన తర్వాతే రాష్ట్రంలో ఎన్నికలు పెట్టాలని కోరారు. అసెంబ్లీలో కులగణన బిల్లు పాస్ చేయించిన వెంటనే కులగణనను అమల్లోకి తీసుకురావాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్‌లు మోదీకి వేంకటేశ్వర స్వామి విగ్రహం అందజేశారని చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా హామీని మోదీ ఇచ్చారని.. దానిని పట్టుబట్టి అమలు చేయించాలని కోరారు. మూడోసారి ఓబీసీ ప్రధానిగా మోదీ అవుతున్నారు కాబట్టి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలు.. సెన్సెక్స్ మీద ప్రభావం చూపాయని హనుమంతరావు పేర్కొన్నారు.

## తొలకరి వర్షం జల్లు పలకరింపుతో
# రైతుల్లో ఉత్సాహం

మొదటిపేజీ తరువాయి..

పనులు సైతం మొదలు పెట్టారు. పెద్దరైతులు యంత్రాలతో వ్యవసాయ పనులు షురూ పత్తి మొక్కజొన్న వరి ఎటువంటి పంటలు పెట్టడానికి రైతులు సిద్ధం చేస్తున్నారు.. ఇక విత్తనాలు పెట్టడమే ఆలస్యమన్నట్లు సిద్ధం చేసిపెట్టారు.

**మేలు రకం విత్తనాలు అందేనా?**

అయితే ప్రతి ఏడాది ప్రభుత్వం రైతులకు మేలు రకం విత్తనాలు అందించాలని భావించినా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా గత ఏడాది ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతికి వచ్చిన పంట వర్షాలు పడి నష్టపోయామని ఎకరాకు 20 కింటాలు అయ్యే పత్తి ఎకరాకు 8 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చిందని రైతులు తెలిపారు ఈసారి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు విత్తనాలతో రైతులు సరైన దిగుబడులు లేక నష్టపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. దేవుడు కరుణించినా.. పూజారి వరమివ్వని చందంగా మారింది ఇటు ప్రభుత్వం.. అటు అధికారుల తీరు. అంతేగాకుండా సమయానికి ఎరువుల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణలో నైరుతి ప్రభావంతో
# భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

వారి ఇద్దరి మీద పిడుగు పడటంతో, ఇద్దరూ కూడా అక్కడిక్కడే మరణించారు. గ్రామస్థులు ఎంత వెతికినా బుధవారం రాత్రి వరకు వారి ఆచూకీ దొరక లేదు. గురువారం ఉదయం గ్రామస్తులంతా కలిసి వెతకగా, సిద్దయ్య, నందు ఇద్దరు కూడా విగతజీవులుగా అడవిలో ఉన్న చిన్న గుట్ట పైన కనిపించారు. మెదక్ జిల్లాలోని కౌడిపల్లి మండలంలోని పీర్లతండాకి చెందిన దలావత్ గెమ్యా నాయక్ (55), తన గ్రామా శివారున పొలంలో పనిచేస్తుండగా ఉడుములు పిడుగులతో భారీ వర్షం పడటంతో, తడవకుండా ఉండటానికి చెట్టు కిందికి పరిగెత్తాడు. చెట్టు మీద పిడుగు పడటంతో, గెమ్యా నాయక్ అక్కడిక్కక్కడే మృతి చెందాడు. సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలో రైతు కూలి మరణించాడు. పక్కనే ఉన్న కర్నాటకకు చెందిన బిల్లిపురం గోపాల్ (40), కోహిర్ గ్రామంలో కూలికి వచ్చాడు. తాను పొలంలో పనిచేస్తుండగా, ఉరుములు పిడుగులతో కూడిన భారీ వర్షం రావటంతో, తాను చెట్టు కిందికి పరిగెత్తుతుండగా పిడుగుపడి అక్కడిక్కక్కడే మరణించాడు. పొట్టకూటి కోసం కూలికి వచ్చిన వ్యక్తి, పిడుగుపడి మరణించడంతో కుటుంబం విషాదంలో మునిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లలో నలుగురు చనిపోగా, నాగర్ కర్నూల్ జిల్లాలో మరొకరు మృతి చెందారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలానికి చెందిన భార్యాభర్తలు, అనక సంతోష్ (26), భార్య స్వప్న (22) తమ గ్రామమమైన డొంకర్ గాం శివారులో వారి పొలములో పనిచేస్తుండగా వారిపై పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్ మండలం కాల్వ గ్రామానికి చెందిన మూడరపు ప్రవీణ్ (26) పిడుగు పడటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఇదే జిల్లా తానూరు మండలం ఎల్వత్ కి చెందిన మాగీర్వాడ్ శ్రీ (13) అనే అబ్బాయి కూడా మృతి చెందాడు. నాగర్ కర్నూల్ జిల్లాలో వెల్దండ గ్రామంలోని దిల్వార్పూర్ కు చెందిన జంగమ్మ (40) తన భర్త కృష్ణయ్య, తల్లి జంగిలి ఈదమ్మతో కలిసి వారి పొలంలో పత్తి విత్తనాలు పెడుతుండంగా, వారి పై పిడుగుపడి జంగమ్మ అక్కడిక్కడే మృతి చెందింది. కృష్ణయ్య, ఈదమ్మ కూడా తీవ్ర గాయాలతో, అపస్మారకస్థితిలోకి వెళ్లారు. వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు.

# ఆస్తిపన్ను మదింపు..

మొదటిపేజీ తరువాయి..

సిటిజన్ సెంట్రిక్ సర్వీస్ తో ఉపగ్రహ డేటా, డ్రోన్ లను ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నారు అధికారులు. ఈ సంఘర్భంగా ఆస్తులను తక్కువ అంచనా వేయడం, పన్నులు ఎగవేస్తున్న వారిపై నిఘా ఉంచేందుకు జిఐఎస్ సర్వే సహాయపడుతుందని అధికారులు భావిస్తున్నారు.ఈ పనిని నియో జియో ఏజెన్సీకి రెండేళ్ళ పాటు భాద్యతలు జిహెచ్ఎంసీ అప్పగించింది. ఈ సర్వేలో ఏడాదిన్నరలో ఏకంగా 20 లక్షల భవనాలను సర్వే చేసేలా ఏజెన్సీ కి టా÷–గ్గం÷ట్?పెట్టనున్నట్లు సమాచారం. సర్వే వివరాలను ఏరోజుకు ఆరోజు సంబంధిత సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు అందించేలా ప్లాన్చేయనున్నారు. ఈ విషయంలో రిపోర్టు అందగానే సర్కిల్ స్థాయి అధికారులు భవనం విస్తీర్ణం ఇదివరకు ఎంత ఉండేది, ఇప్పుడు ఏమైనా మార్పు ఉందా అన్న వివరాలను పరిశీలించి., విస్తీర్ణంలో మార్పు ఉంటే వెంటనే వారి అసెస్మెంట్ లో విస్తీర్ణాన్ని మార్చి జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం రెండున్నరేండ్ల ప్రాపర్టీ ట్యాక్స్ ను వెంటనే వసూలు చేయనున్నారు. ఇలాంటి సర్వే ఇప్పటికే మహారాష్ట్ర లోని బృహన్ ముంబై కార్పొరేషన్ అమలు పరుస్తుంది. జీహెచ్ఎంసీ అధికారులు కొందరు అక్కడి పనితీరును ఇదివరకే పరిశీలించారు.

# బిసి డిక్లరేషన్‌ను మర్చిపోతారేమో ?

## సోషల్ మీడియా వేదికగా ఆర్ఎస్పీ ట్వీట్

**హైదరాబాద్,జూన్7:** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను సిద్ధరామయ్య సాక్షిగా కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. అయితే ఆరు గ్యారెంటీల మాదిరిగానే బీసీలను కూడా మోసం చేసే అవకాశం ఉన్నందును తెలంగాణ బీసీలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎస్పీ హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే బీసీ కులగణన చేస్తామని చెప్పి, కేవలం అసెంబ్లీ తీర్మానంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం సరిపెట్టింది. బీసీ కమిషన్ ఇప్పటి వరకు ఈ విషయంలో ఏం చేసిందో ఎవరికీ తెలియదు. బీసీ సబ్ ఎ÷–లాన్ జాడ కూడా లేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టపరమైన అడ్డంకులు పెద్దగా ఏమీ లేవని నా భావన. ఇప్పటికే సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణలో బీసీల శాతం 54 శాతం అని తేలింది. దాని ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ఒక ఆర్డినెన్సు ముందు జారీ చేయండి. చట్టం తరువాత తీసుకురావొచ్చు. మళ్లీ సమయం లేదంటూ బుకాయిస్తూ పాత రిజర్వేషన్లతోనే (23 శాతం) ఎన్నికలు జరిపి బీసీలను మోసం చేయాలని చూస్తే కాంగ్రెసు నాయకుల బతుకులు పల్లేర్లయితయి.. ఖబర్దార్ అంటూ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.



# కొందరు ఓట్లేస్తున్నారు. కొందరు తిడుతున్నారు

## మరికొందరు కొడుతున్నారన్న సంజయ్ రౌత్

## కంగనాపై మహిళా కానిస్టేబుల్ చేయిచేసుకోవడంపై వ్యాఖ్య

**ముంబయి,జూన్7:** బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ను గురువారం చండీగఢ్ విమానాశ్రయంలో మహిళా సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ చెంపదెబ్బ కొట్టడంపై శివసేన(యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ శుక్రవారం స్పందించారు. కొందరు ఓట్లు వేస్తే మరికొందరు తిడుతున్నారు, ఇంకొందరు కొడుతున్నారు. అసలేం జరిగిందో తెలియదు. రైతులు చేసిన ఆందోళనలో మా అమ్మ కూడా ఉందని కానిస్టేబుల్ చెప్పింది నిజమే అయ్యుండొచ్చు. కన్న తల్లిని ఏమైనా అంటే ఎవరికైనా కోపం వస్తుంది కదా. ప్రధానమంత్రి మోదీ చట్టబద్ధమైన పాలన ఉండాలని చెబుతుంటారు. అలా ఉన్నప్పుడు దానిని చేతుల్లోకి తీసుకోవద్దు ... దేశవ్యాప్తంగా ఆందోళనలు చేసిన రైతులంతా భారత మాత పిల్లలే. ఎవరైనా వారిని అవమానిస్తున్నారంటే అది ఆలోచించాల్సిన విషయమే. కంగనాపై దాడికి సానుభూతి తెలుపుతున్నాను. ఆమె ఇప్పుడు గౌరవనీయమైన ఎంపీ పదవిలో ఉన్నారు. ఎంపీపై దాడి చేయడం ఎలాగైతే సరైనది కాదో, అలాగే రైతులకు మర్యాద ఇవ్వకపోవడం సరైనది కాదు' అని సంజయ్ రౌత్ మీడియాతో అన్నారు. గురువారం విమానాశ్రయంలో భద్రతా తనిఖీ చేసుకొని ముందుకువెళుతున్న కంగనను అక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కుల్విందర్ కౌర్ చెంపదెబ్బ కొట్టారు. గతంలో కేంద్రం చేసిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా వెల్లువెత్తిన నిరసనలను ఉద్దేశించి కంగన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో విమర్శలకు దారితీశాయి. వారు రూ.100 కోసం అక్కడ కూర్చున్నారని, నిజమైన నిరసనకారులు కారని ఆమె వ్యాఖ్యలు చేశారు. ఆ మాటలు తననెంతో బాధించాయని కానిస్టేబుల్ చెప్పారు. ఆ ఆందోళనలో తన తల్లి కూడా పాల్గొందని, వారు న్యాయం కోసం పోరాడుతుంటే కంగన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తనకు కోపం తెప్పించిందని ఆమె పేర్కొన్నారు. అనంతరం కంగనపై దాడి చేసినందుకు అధికారులు ఆమెను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

# రాజీవ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి: ప్రభుత్వ ఏర్పాటుపై మోడీకి సచిన్ సలహా

న్యూఢిల్లీ,జూన్7:

2024 లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై బీజేపీ ఆత్మపరిశీలన చేసుకోవాలని, మెజార్టీ లేనందున మోడీ ప్రబుత్వ ఏర్పాటుకు ముందుకు రావద్దని కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ అన్నారు. 1989లో ఎన్నికలు జరిగినప్పుడు.. రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి సుమారు 200 సీట్లు వచ్చాయి. అప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేయమని రాజీవ్‌ని కోరగా.. ఆయన తిరస్కరించారు. ఎందుకని ప్రశ్నిస్తే.. ప్రభుత్వ ఏర్పాటు కావాల్సిన మెజారిటీ తమ పార్టీకి రాలేదని, ప్రజాతీర్పు అనుకూలంగా లేదని కారణాలు తెలిపారు. దాంతో.. కాంగ్రెస్ తర్వాత అత్యధిక సీట్లు సాధించిన పెద్ద పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా పిలుపువచ్చిందని సచిన్ పైలట్ పేర్కొన్నారు. ఇప్పుడు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏను ప్రజలు తిరస్కరించారని ఎన్నికల ఫలితాలు సూచిస్తున్నాయని.. కాబట్టి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకూడదని సవాల్ ఉద్ఘాటించారు. మందిర్–మసీదు, హిందూ–ముస్లిం, మంగళసూత్రం అంటూ బీజేపీ చేసిన ఎన్నికల ప్రచారాన్ని దేశ ప్రజలు అంగీకరించలేదని సచిన్ పైలట్ తెలిపారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేయడం, ముఖ్యమంత్రులను జైల్లో పెట్టడం, దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం వంటి వైఖరిని కేంద్ర ప్రభుత్వం అవలంబించిందని ఆరోపించారు. ఈ చర్యలన్నింటినీ ప్రజలు తిప్పికొట్టారని వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానాలో డబుల్ ఇంజిన్ సర్కార్ విఫలమైందని దుయ్యబట్టారు. ఈసారి తమ కాంగ్రెస్ పార్టీ సీట్ల సంఖ్య రెట్టింపు అయ్యిందని.. తమ మేనిఫెస్టోని, ప్రచారాన్ని ప్రజలు బాగా అర్థం చేసుకోగలిగారని వెల్లడించారు. ఇదే సమయంలో.. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభ్యర్థులకు సచిన్ పైలట్ ధన్యవాదాలు తెలిపారు.

1989లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 197 స్థానాలను కైవసం చేసుకుంది. అతిపెద్ద పార్టీగా అవతరించింది. కానీ.. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజారిటీ మాత్రం ఆ పార్టీకి దక్కలేదు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ తర్వాత జనతాదళ్ పార్టీ 143 స్థానాలను దక్కించుకుంది. రాజీవ్ గాంధీ వెనకడుగు వేయడంతో.. ఆ సమయంలో జేడీ పార్టీ అధ్యక్షుడు వీపీ సింగ్ ఇతర పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే.. ఆయన ప్రధానిగా 11 నెలలు మాత్రమే కొనసాగారు. 1989 డిసెంబర్ 2వ తేదీన ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన వీపీ సింగ్.. 1990 నవంబర్ 10వ తేదీన దిగిపోయారు.

# సురేష్ షట్కర్‌ను సన్మానంచేసిన మెడికల్ రాజు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 7** జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన గౌరవనీయులు సురేష్ షెట్కర్ ని నారాయఖేడ్ లో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రామారెడ్డి మాజీ ఎంపీటీసీ తాటి మెడికల్ రాజు. బిట్ల రాజనర్సు. సరంపల్లి ఆకుల భాస్కర్. రెడ్డిపేట్ శేఖర్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం సురేష్ శెట్కర్ వారిని అభినందించారు.

## గ్రూప్-1ప్రిలిమినరీ

# పరీక్షలు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

### – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






**కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి జూన్ 7.** ఈనెల 9న జరిగే గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షను అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతంగా పూర్తి చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం టీజీ పీఎస్సీ గ్రూప్ -1 పరీక్ష నిర్వహణ కోసం అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే అధికారులు వాటిని పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 9న ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష కొనసాగుతుందని చెప్పారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మహిళలకు, పురుషులకు వేరవేరు తనిఖీ గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో కావలసిన అన్ని రకాల సదుపాయాలను కల్పించామని చెప్పారు. దివ్యాంగులకు కావలసిన స్క్రైబ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లో అలాట్మెంట్ చేయాలని సూచించారు. గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి జిల్లాలో 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇప్పిచ్చామన్నారు. ఇన్విజిలేటర్లను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయాలన్నారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావద్దని సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ పరీక్ష కేంద్రాలలో మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. ఆధార్ కార్డు లేకపోతే ఏదైనా గుర్తింపు కార్డు పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకురావచ్చునని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్ష కేంద్రానికి ప్రశ్నపత్రాలు, తిరిగి పరీక్ష కేంద్రానికి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్ష రోజు ఇన్విజిలేటర్లు ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని, ఓఎంఆర్ షీట్స్ అభ్యర్థులకిచ్చి జాగ్రత్తగా నింపే విధంగా చూడాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఒక చీఫ్ సూపరిడెంట్ తప్ప ఎవరు సెల్ఫోన్ వాడకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రంగనాథరావు, జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, చీఫ్ సూపరిడెంట్లు, అబ్జర్వర్లు రాజారాం, వరదారెడ్డి, దయానంద్, సతీష్ కుమార్ భాగ్యలక్ష్మి, పరీక్షల విభాగం పర్యవేక్షకురాలు జ్యోతి, బయోమెట్రిక్ శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

# మీసాన్‌పల్లి గ్రామంలో ఘనంగా బోనాలు



**ఎల్లారెడ్డి, జూన్ 7,(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి గ్రామంలో, శుక్రవారం శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మల ఆలయాల వార్షికోత్సవ వేడుకలతో పాటు పోత లింగయ్య విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఘనంగా బోనాల పండగ నిర్వహించినట్లు, గ్రామ మాజీ సర్పంచ్ బోండ్ల రాజ్యలక్ష్మి సాయిలు తెలిపారు. గ్రామంలోని మహిళలు ఇంటి కొక్క బోనం చొప్పున బోనాలను సుందరంగా తయారు చేసుకుని, నూతన చీరలు ధరించి నెత్తిన బోనాలతో గ్రామ శివారులోని నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మ ఆలయాలకు భాజా భజంత్రీలతో, డీజే సౌండ్ సిస్టమ్ కు అనుగుణంగా లయ బద్ధంగా యువకుల, శివ సత్తుల నృత్యాలతో ఊరేగింపుగా చేరుకుని ఆలయం చుట్టూ ఐదు మార్లు ప్రదక్షిణలు చేసి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి, పిల్ల పాపలు, గ్రామ ప్రజలు, పశు సంపద, చల్లగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు మంచిగా పండాలని అమ్మవార్లకు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సొసైటి ఛైర్మన్ బోండ్ల సాయిలు, గ్రామస్తులు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన సురాయి చెరువు సర్వే చేసిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

**ఎల్లారెడ్డి, జూన్ 7,(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కట్టకింది తండా శివారులోని సురాయి చెరువు అక్రమార్కుల చేతుల్లో కబ్జా కోరల్లో చిక్కుకుంది. అనే శీర్షికన ప్రజా జ్యోతిలో గత నెల 28న వచ్చిన కథనానికి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించారు. శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు జాయింట్ సర్వే చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 65లో ఉన్న సురాయి చెరువు సుమారు 83.05 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో ఇప్పటికే దాదాపుగా 20 ఎకరాలకు పైగా కబ్జాకు గురి అయ్యింది. ఈ విషయంమై చెరువు విస్తీర్ణంను మండల సర్వేయర్ అభిలాష్ , నీటి పారుదల శాఖ ఏఈ శ్రీకాంత్ లు కలిసి ఆటో లెవెల్ మిషన్, జీపీఎస్ ద్వారా సర్వే చేపట్టారు. చెరువు పూర్తి సర్వే చేయడానికి నాల్గు రోజుల సమయం పడుతుందని సర్వేయర్ తెలిపారు. సర్వే పూర్తి చేసి సంబంధిత ఉన్నతాధికారులకు నివేదికను అందజేయనున్నట్లు మండల సర్వేయర్ అభిలాష్, ఇరిగేషన్ ఏ ఈ శ్రీకాంత్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ చైన్ సిబ్బంది, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాజ్యోతి

కబ్జా కోరల్లో హాజీపూర్ సురాయి చెరువు

# కామారెడ్డి రాష్ట్రంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలవాలి

### – మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం చూపాలి
### – నియోజకవర్గంలోని ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా చూడాలి
### – రానున్న వర్షాకాలంలో రోగాలు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 7.** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య అధికారులు, మెడికల్ కళాశాల సిబ్బంది, డి ఎం హెచ్ ఓ అధికారులు, పి హెచ్ సి సెంటర్ల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి రాష్ట్రంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలవాలనీ అన్నారు. మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం చూపాలనీ అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా చూడాలి. రానున్న వర్షాకాలంలో రోగాలు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనీ అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా సంబధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత. మున్సిపల్ కి సంబంధించిన అన్ని శాఖల అధికారులు, జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ రామ్ సింగ్, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఈనెల 19న మండల సర్వసభ్య సమావేశం

**రాజంపేట్ ప్రజాజ్యోతి జూన్ 07 :** మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు రాజంపేట్ ఎంపీడీవో కే రాజేశం ప్రకటన ద్వారా తెలిపారు. తేది 19/06/2024 బుధవారం రోజునా ఉదయం 11 గంటలకు రాజంపేట్ రైతువేదిక లో ఎంపీపీ లింగాల స్వరూప అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. మండల స్థాయి అధికారులు, సభ్యులు, ఆహ్వానితులు సమావేశానికి తప్పకుండా హాజరు అవ్వాలని కోరారు. పలు కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

## లింగన్నపల్లి గ్రామంలో పిడుగుపాటుకు 5 గేదెలు మృతి



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 7 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రం పరిధిలోని లింగన్న పల్లి గ్రామంలో శుక్రవారం రోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో పిడుగు పడి అలకుంట లాలు,తండ్రి ఎర్రన్న,వయసు (36) కొన్ని సంవత్సరాలుగా రైతు పాల వ్యాపారం చేస్తూ కుటుంబాన్నికి జీవనోపాధిగా ఉన్న 5 గేదెలు ఒక్కసారిగా పిడుగుపాటుకు మృతి చెందడం జరిగింది. ఇట్టి గేదెల యొక్క విలువ సుమారు 5 లక్షల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం స్పందించి రైతు ఆలకుంట లాలును ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.

## బడి బయట ఉన్న పిల్లల కోసమే బడిబాట

### - ప్రధానోపాధ్యాయులు టి, ఉదయ్ కుమార్



**ధారూర్ జూన్ 07(ప్రజా జ్యోతి)** గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పించుట కోసమే ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని గ్రామంలో బడికి రాని పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి,ఉదయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో శుక్రవారం నాడు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులతో ర్యాలీ తీస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు టి,ఉదయ్ కుమార్,యాదగిరి మాట్లాడుతూ.....ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించాలని వారు అన్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులకు ఆంగ్లంలో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పుస్తకాలు,పాఠశాల డ్రస్సు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులకే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. బడి బాట కార్యక్రమం పట్ల ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,అశు బేగం, వెంకటేశం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు యాదమ్మ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింలు కుమారుడి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు



**ధారూర్ జూన్ 07(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త నర్సింలు కుమారుడి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అంజయ్య, సీనియర్ నాయకులు వెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు యాదగిరి ,శ్రీను, రామచంద్రయ్య నాయకులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభినయ కూచిపూడి డ్యాన్స్ అకాడమీ వారి వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం




**పరిగి, జూన్ 07 : (ప్రజా జ్యోతి)** అభినయ కూచిపూడి డాన్స్ అకాడమీ వారు వేసవిలో నిర్వహించిన 45 రోజుల శిక్షణ శిబిరం శుక్రవారం టిటిడి కళ్యాణ మండపంలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపంలో జ్యోతి ప్రజ్వలన చేసిన జడ్పిటిసి హరిప్రియ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ఆకారపు రాజు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినారు.

# రైతుబంధు డబ్బులు రాకపాయే..?

### మన ఊరు మనబడి బిల్లులు లేకపాయే..?

- చాలామంది రైతులకు రైతుబంధు డబ్బులు అందలేదు
- 200 యూనిట్లు దాటితే మొత్తం చెల్లించాలి
- అంగన్వాడి టీచర్ లు, వెల్పర్ లను వెంటనే నియమించాలి
- ఎంఈఓ పై అగ్రహం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు అధికారులు
- సమయపాలన పాటించని ప్రజాప్రతినిధులు అధికారులు
- చివరి సాధారణ సర్వసభ్య సమావేశం






**ధారూర్ జూన్ 07(ప్రజా జ్యోతి)** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు జేదుపల్లి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నాడు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలను సభా దృష్టికి ఎంపిటిసిలు తీసుకువచ్చారు. మండలంలో ఇప్పటివరకు చాలామంది రైతులకు రైతుబంధు డబ్బులు రాలేదని మన ఊరు మన బడిలో పనులు చేసిన బిల్లులు ఇప్పటివరకు రాలేదని పలువురు ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సర్వసభ్య సమావేశానికి మండల విద్యాధికారి హాజరు కాకపోవడంతో ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధి అధికారి ఎంఈఓపై అగ్రహం వ్యక్తం చేశారు. సభకు హాజరు కాకుండా క్రింది స్థాయి సిబ్బందిని పంపించడం ఏమిటి అని విద్యాశాఖకు సంబంధించిన వివరాలు ఎలా తెలుస్తాయని మండిపడ్డారు. మండల అభివృద్ధి అధికారి నర్సింలు మాట్లాడుతూ... మండలానికి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన కోసం 2.56 లక్షలు మంజూరు అయినట్లు 48 పాఠశాలలో 25 శాతం పనులు పూర్తి అయినట్లు 55 లక్షల రూపాయలు మంజూరు చేసి మైనర్ రిపేర్ మేజర్ రిపేర్లు చేస్తున్నారని బడిబాట కార్యక్రమం కొనసాగుతుందని 5 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు పాఠశాలలో ఉండేవిధంగా చూస్తున్నామని అందుకోసం కమిటీలను వేయడం జరిగిందని ప్రవేట్ పాఠశాలలో చదివే పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ప్రైవేటు పాఠశాలలు చదవడం కంటే ప్రభుత్వ పాఠశాలలో చదవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్వాతి మాట్లాడుతూ.... గర్భిణీ స్త్రీలకు ఐరన్ టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుందని చిన్నపిల్లల అందరికీ వ్యాక్సిన్ వేస్తున్నామని వర్షాకాలం సంభవించడంతో గ్రామాలలో త్రాగే నీరు కలుషితం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటే త్రాగునీరు కలుషితం కాకుండా ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండడానికి అవకాశం ఎక్కువగా ఉందని అలాగే కుష్టి క్షయ వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహించినట్లు వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తున్నట్లు గర్భిణీ స్త్రీలకు ఫస్ట్ టీడీ ఇంజక్షన్ లు టీడీ ఇంజక్షన్ లు శిశువులకు బిసిజి వ్యాక్సిన్ లు డెలివరీలు చేస్తున్నట్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. గృహ జ్యోతి క్రింద 200 యూనిట్లు ఫ్రీ కరెంట్ అమలు అవుతుందని గత మూడు నెలలుగా కరెంటు బిల్లులు వసూలు చేయలేదని మండలంలో అక్కడక్కడ లూజ్ వైర్లు వేలాడుతూ ఉన్నాయని వాటిని సరిచేయడానికి ప్రయత్నం చేసే లోపే భారీ వర్షానికి నాగారం గ్రామంలో చెట్లు విరిగి వైర్లపై పడడంతో ఎక్కడి స్తంభాలు అక్కడే విరిగిపోయాయని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 24 గంటల్లో తిరిగి కరెంట్ పునరుద్ధరించామని సభా దృష్టికి తీసుకురాగా మండల విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ రెడ్డిని ఎంపీటీసీ శ్వేత నారోతం రెడ్డి అభినందించారు. మా గ్రామంలో అకాల వర్షానికి విరిగిపోయిన కరెంటు స్తంభాలను ఎన్నడు లేని విధంగా కష్టపడి వెంటనే సరి చేయడం జరిగిందని విద్యుత్ శాఖ ఏఈ కి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో అంపల్లి,రాజాపూర్,హాస్ పల్లి, కుమ్మర్ పల్లి,గురుదొట్ల,నాగ్ సాన్ పల్లి,గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలు ప్రగతిలో ఉన్నాయని కేవలం మైలారం గ్రామపంచాయతీ భవనం పూర్తయిందని గడ్డమీద గంగారం నుండి రోడ్డు పనులు చేయవలసి ఉందని త్వరలో పూర్తి చేస్తామని ఆర్అండ్ బి అధికారులు గత ఐదు సంవత్సరాల నుండి ఒక్క సభకు కూడా హాజరు కాలేదని కేరెళ్ళి ఎంపీటీసీ అగ్రహ వ్యక్తం చేశారు. 24-25 సంవత్సరం గాను ధారూర్ దోర్నాల్ లో పది హెక్టార్లలో మొక్కలు నాటడం జరిగిందని మరో 30 హెక్టార్లలో మొక్కలు నాటుతున్నామని చనిపోయిన మొక్కల స్థానంలో మరో మొక్కలను నాటుతున్నామని అంపల్లిలో ఉన్న నర్సరీలో 20వేల పెద్ద మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఇండెంట్ తీసుకొని మొక్కలను తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ నాయక్,మండల అభివృద్ధి అధికారి బి,నర్సింలు, మండల తహసిల్దార్ షాజిదా బేగం,డిప్యూటీ తాహాసిల్దార్ విజయ్,మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్,ఏడిఏ వినోద్ కుమార్,మిషన్ భగీరథ డిఈ రత్న ప్రసాద్,వ్యవసాయ అధికారి ఝాన్సీ లక్ష్మీబాయి,ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంత, ఎంపీటీసీలు శ్వేత నారోతం రెడ్డి,బసప్ప,శ్రీనివాస్,ఏపీవో సురేష్,ఫారెస్ట్ అధికారి జగన్మోహన్,గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపిపి బందయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

– ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భారత్



**నవాబుపేట్ జూన్ 7 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో యువకులు, పెద్దలు కలిసి వైస్ ఎంపీపీ బందయ్య జన్మదిన వేడుకలను నిర్వహించారు. 50 కేజీల కేక్‌ను కట్ చేయించి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు శాలువాలు కప్పి, బొకేలు,జ్ఞాపికలను అందజేసి కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథి చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భారత్ హాజరై భారీ పూలమాల శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైఎస్ ఎంపీపీ బందయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా క్రికెట్ ఫైనల్ లో మొదటి విజేతలుగా నవాబ్ పేట్, ద్వితీయ విజేతగా గంగ్యాడ గ్రామాల జట్లకు అదేవిదంగా వాలీబాల్ ఆటలో ప్రథమ స్థానంలో గెలిచిన అక్నాపూర్, ద్వితీయ స్థానంలో గెలిచినా లింగంపల్లి గ్రామాల జట్లకు నగదుతో పాటు ట్రోపిని వైస్ ఎంపిపి బందయ్య గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి బందయ్య గౌడ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక్షంగా, పరోక్షంగా, సామాజిక మధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు .మీ ఇంట్లో బిడ్డనైనా నాకు మీ అందరి అదారాభిమానాలు ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని కోరుకుంటున్నాన్నని తెలిపారు.

# కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**పరిగి, జూన్ 07 : (ప్రజా జ్యోతి)** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, అలాగే కార్తీక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు.



# నేటి నుంచి మిషిని భగీరథ ఇంటింటి నీటి నల్ల సర్వే

**నవాబుపేట్ జూన్ 7 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలను మిషన్ భగీరథ యొక్క నీరు ప్రతి ఇంటికి నల్ల ద్వారా చేరుతుందా లేద అని గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్వే చేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి గ్రామపంచాయతీలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి మిషన్ భగీరథ టాప్స్ నీరు ఒక్కొక్క గృహానికి ఉన్నాయా లేవ అని సర్వేలో తెలియచేయాలని తెలిపారు. ఒక్కొక్క గృహాన్ని ఈ సర్వేలో తీసుకునే సందర్భంలో ఆ యొక్క గృహానికి మిషన్ భగీరథ యొక్క నల్ల ఉంటే ఎస్ అని లేకుంటే నో అని యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ సర్వే సమయంలో ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి యజమాని యొక్క ఫోటో తీసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందేందుకు ఈ సర్వే దోహదపడుతుందని తెలిపారు. మిషన్ భగీరథ యొక్క ముఖ్య ఉద్దేశము కూడా ప్రతి ఇంటికి నీరు చేరాలనే సంకల్పం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## నరేగూడ గ్రామం కెనరా

# బ్యాంక్ మేనేజర్ రాజేందర్ రెడ్డి వీడ్కోలు సమావేశం




**నవాబు పేట్ జూన్ 7(ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలోని నరేగూడ గ్రామంలో కెనరా బ్యాంక్ మేనేజర్ రాజేందర్ రెడ్డి వీడ్కోలు సమావేశం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రైతలు గ్రామస్థులు మాట్లాడుతూ బ్రాంచిని ఎంతో అభివృద్ధి చేయడం ప్రజలతో మమేకంగా మాట్లాడడం డిపాజిట్లు గురించి సేకరించడం ప్రజల కష్టం తెలుసుకొని విసుకు చెందకుండా ప్రతి ఒక్క కష్టమర్ తోని వారికి కావలసిన పనిని త్వరగా ముగిస్తూ బ్రాంచ్ ని చాలా ముందుకు తీసుకుపోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారలకు ముఖ్యంగా రైతులకు ఇబ్బంది పడకుండా క్యాష్ సరిపోయే విధంగా చూడడమే ఈ మేనేజర్ చేయడం అదే విధంగా వ్యాపారం చేసే వాళ్లకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇటువంటి మేనేజర్ ఈ బ్రాంచ్ కి రావడం నరేగూడకు చేసిన అదృష్టమని కొందరు రైతులు గ్రామస్తులు అన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

– భారీ పోలీసు బందోబస్తు మధ్య రథోత్సవం, షిడే

– భారీగా తరలివచ్చిన భక్త జనం





**తాండూరు జూన్ 7 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు రథోత్సవం, షిడే ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. భారీగా తరలివచ్చిన భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి నేతృతంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ మాతకు ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవం షిడే ఉత్సవాలను నిర్వహించేందుకు గాను దేవదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఓ వైపు భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో పాటు భారీగా కురిసిన వర్షంలో సైతం భక్తులు రేణుక ఎల్లమ్మ మద్దకు ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవం షీడే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. ఈ జాతి రసాలు మరో రెండు వారాలపాటు కొనసాగుతాయని ఆలయ నిర్వాహకులు చెప్పారు.

# ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తా

– భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తనివ్వొద్దు

– శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు జూన్ 7 ప్రజా జ్యోతి:-** ప్రతి ఒక్కరిలో దైవ చింతనతో పాటు మానసిక ప్రశాంతత కల్గి ఉండే విదంగా అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండేలాగున ప్రజలపై ఆశీస్సులు అందించాలని శ్రీ రేణుక ఎల్లమ్మ మాతకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. జాతర ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని దేవదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామ చివర్లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఇంత పెద్ద ఎత్తున జరగడం చాలా సంతోషకరమన్నారు. జిల్లాలోనే అత్యంత పెద్ద జాతరగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు జరగడం తాండూర్ నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని చెప్పారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ జెడ్పిటిసి ధర సింగ్,రవి గౌడ్, కోర్వారం నగేషం, సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప, సీనియర్ నాయకుడు ఉత్తమ్ చంద్,కరణ్ కోట్ ఎంపిటిసి రాజ్ కుమార్,నవీన్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ సాయిల్,స్థానిక నాయకులు కోతి గోపాల్, కాంగ్రెస్ నాయకులు వడ్డె శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో

# ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడిఏ రుద్రమూర్తి

**బషీరాబాద్07 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు తాండూర్ వ్యవసాయ సంచలకులు ఏడిఏ రుద్ర మూర్తి ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలి. విత్తనాలు రైతులకు పంపిణీ చేసేటప్పుడు రసీదు ఇవ్వాలి ప్రతిరోజు స్టాక్ రిజిస్ట్ నమోదుచేసి బోర్డు ఫైర్వాయాలి, ఈపాస్ మీషన్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. లేదంటే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. నకిలీ విత్తనాల గురించి రైతులకు అవగాహన కల్పించమని, బిల్లు రసీదు లేనిది నాసరికం విత్తనాలు విక్రయించిన కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయఅధికారి సూర్య ప్రకాష్, ఏ ఇఒ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆనందం పాస్టర్ 100వ జన్మదినోత్సవ వేడుకలు



**బషీరాబాద్ జూన్ 7 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన ఆనందం పాస్టర్100వ జన్మదినోత్సవ వేడుకలు, మరియు వారి 75 సంవత్సరాల పెళ్లిరోజు కూడాశుక్రవారం రోజు ఘనంగా కుటుంబ సభ్యులు, జీవన్గి గ్రామంలో వారి నివాసం యందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. వీరికి ఐదు మంది కుమార్తెలు వారి అల్లుండ్లు మనుమనులతో సుమారు 40 మంది కుటుంబంతో జన్మదిన వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు, భార్యాభర్తలను ఇద్దరినీ ఘనంగా శాలువా పూలమాలలతో కుటుంబం మొత్తం వారిని సన్మానించారు, అదేవిధంగా గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పాస్టర్లు, బంధుమిత్రులు గ్రామ యువకులు కేక్ కట్ చేపిచ్చి వారికి తినిపించిజన్మదిన శుభాకాంక్షలు, పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంలో ఆనందం పాస్టర్ మాట్లాడుతూ నేను 100 సంవత్సరాల తో ఆరోగ్యంగా ఉన్నాను, ఇప్పటికీ నేను యాక్టివ్ గా తిరుగుతను ఎక్కువగా అన్నం తీసుకోను ఇప్పటికి రొట్టెనే తింటాను షుగర్ బీపీ ఎటువంటి జబ్బులు లేవు దేవుని కృప వల్ల నా ఆరోగ్యం ఇప్పటికి మంచిగా ఉందని పేర్కొన్నారు, 100 సంవత్సరాల పుట్టినరోజు 75 సంవత్సరాల పెళ్లిరోజు ఘనంగా నిర్వహించినందుకు నాకు చాలా సంతోషంగా ఉందనిఅన్నారు, ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన బంధుమిత్రులు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బషీరాబాద్ జూన్ 7 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్ దగ్గర శుక్రవారం రోజు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ శైల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు పటేల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వేడుకలు ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోడైరెక్టర్ హనుమంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, విశ్వనాథం, పప్పు సెట్, నరేందర్ రెడ్డి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లలిత్ కుమార్‌కు టీటీడీ బోర్డు చైర్మన్ పదవి ఇవ్వాలి

– హిందూ జనశక్తి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సారా జగన్



**వికారాబాద్ జూన్ 07 (ప్రజా జ్యోతి )** హిందూ జనశక్తి వ్యవస్థాపకులు,హైందవ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు లలిత్ కుమార్ కు టీటీడీ బోర్డు చైర్మన్ పదవి ఇచ్చి టిటిడి ప్రక్షాళనకు సహకరించాలని రాబోవు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హిందూ జనశక్తి అనంతగిరి (వికారాబాద్) జిల్లా అధ్యక్షులు సారా జగన్ డిమాండ్ చేశారు.లలిత్ కుమార్ గత 10 సంవత్సరాలుగా హిందూ ధర్మం పట్ల నిష్ఠగా పనిచేస్తూ హిందూ ధర్మ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని,టీటీడీ లాంటి ఉన్నత సంస్థల్లో అతనిని బోర్డు చైర్మన్ గా నియమించి ప్రక్షాళన చేసి హిందూ సాంప్రదాయం వెల్లి విరిసే మాదిరిగా చేసేందుకు ఒక సువర్ణ అవకాశం అవుతుందని అభిప్రాయపడుతున్నారు.వైసిపి ప్రభుత్వ హయాంలో టిటిడీ లో జరిగే అక్రమాలపై ప్రత్యక్ష పోరాటం చేస్తూ హైకోర్టులో అనేక పిల్ లు వేసి భక్తుల సోమ్ము పక్కదారి పట్టకుండా ఆపిన ఘనత లలిత కుమార్ ది.కాబట్టి ఆయనను బోర్డ్ చైర్మన్ గా నియమిస్తే టిటిడి కి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. రాబోయే అధికార పార్టీ ఈ విషయాన్ని చర్చించి మంచి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సూర్యనగర్‌లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పర్యటన

**మౌలాలి, జూన్ 7, (ప్రజాజ్యోతి):** వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ లో కార్పొరేట ర్ క్యానం రాజ్యలక్ష్మి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సంద ర్భంగా ఆమె,స్థానికులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.గుర్రపు డెక్క వల్ల దోమలు బెడద, డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలిపా రు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ మాట్లా డుతూ..తమ దృష్టికి తీసుకుని వచ్చిన సమ స్యలను వీలైనంత త్వర లో పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో డీఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్స్పెక్ట ర్ సాగర్, వెంకటేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నాయకులు సాయిసురేష్, కాలనీ వాసులు సుబ్రమణ్యం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఐసీసీతో అధికారిక మద్దతుదారుగా సీగ్రామ్




**హైదరాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ)తో నాలుగేళ్ల కోసం సీగ్రామ్ రాయల్ స్టాగ్ మరొక తన సంబంధాన్ని విస్తరించినట్లు పెర్నాడ్ రికార్డ్ ఇండియా ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ కార్తీక్ మోహీంద్ర శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బ్రాండ్ 2018-23 మధ్య ఐసీసీతో విజయవంతమైన అయిదేళ్ల భాగస్వామ్యం తరువాత ఈ విస్తరణ జరిగిందన్నారు. ఐసీసీ ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అనురాగ్ దహియా మాట్లాడుతూ ఐసీసీతో బ్రాండ్ తో ప్రపంచ ఉత్తమమైన క్రికెటర్స్ రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ లతో నిరంతర సంబంధానికి మూలస్థంభంగా నిలిచిందన్నారు.ఐసీసీ ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అనురాగ్ దహియా మాట్లాడుతూ ఐసీసీతో బ్రాండ్ తో ప్రపంచ ఉత్తమమైన క్రికెటర్స్ రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ లతో నిరంతర సంబంధానికి మూలస్థంభంగా నిలిచిందన్నారు. 2027 చివరి వరకు కొనసాగే ఈ భాగస్వామం వెస్ట్ ఇండీస్, యుఎస్ఏలో జరిగే ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ తో అధికారిక మద్దతుదారుగా సీగ్రామ్ హోదాను విస్తరించిందన్నారు.

## నెక్సా మ్యూజిక్ సీజన్-3 ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్(ఎంఎస్ ఐఎల్) భారత దేశంలోని శక్తివంతమైన, వైవిధ్యమైన ఇండీ(స్వతంత్ర) సంగీత ప్రకృతి దృశ్యాన్ని జరుపుకునే పరివర్తన వేదిక నెక్సా మ్యూజిక్ సీజన్-3 ని ప్రారంభిస్తున్నట్లు మారుతి సుజుకి ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ సీజన్‌లో ఆంగ్ల సంగీతంతో పాటు ప్రాంతీయ సంగీతంలోకి నెక్సా సంగీతం ప్రవేశిస్తుందన్నారు. ఏఆర్ రెహమాన్ మార్గదర్శకత్వంలో కింగ్, రాజ కుమారి, అర్జున్ కనుంగో వంటి సూపర్ స్టార్‌లతో పాటు ప్రపంచ ప్రేక్షకులకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి పాల్గొనే కళాకారులకు ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తోందన్నారు.




## మాస్టర్ చెఫ్ ఇండియా తెలుగు ఫైనల్‌కు జస్వీన్ కౌర్

**హైదరాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు ఆహార పోటీ ప్రదర్శన ముగింపు దశకు చేరుకుందని మాస్టర్ చెఫ్ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చివరి వారంలో మాస్టర్‌చెఫ్ ఇండియా తెలుగు టైటిల్ కోసం ఐదుగురు నైపుణ్యం కలిగిన హోమ్ కుక్‌లు పోటీ పడనున్నారని చెప్పారు. ఈ ఫైనలిస్టులలో టాప్-5లో విజయవాడలో నివసిస్తున్న పంజాబీ కుటుంబానికి చెందిన 22 ఏళ్ల బేకింగ్ విజ్ జస్వీన్ కౌర్ ఉన్నారని తెలిపారు. బేకింగ్ పట్ల అభిరుచి గల జస్వీన్ సవాళ్లను స్వీకరించే సామర్థ్యంతో ప్రతి వంటకాన్ని తన ప్రత్యేక శైలితో ప్రేక్షకులను ఆకట్టుకుందన్నారు. జస్వీన్ అత్యున్నత స్థాయికి చేరుకోవడం ఆమె పట్టుదలకు, ఆమె కుటుంబ ప్రోత్సాహానికి నిదర్శనం అన్నారు.



# చింతగూడెం గ్రామంలో కల్వర్ట్ నిర్మాణం చేపట్టాలి

## – సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్ డిమాండ్



**షాద్ నగర్, జూన్ 07(ప్రజాజ్యోతి):** ఫరూక్నగర్ మండలం చింతగూడ గ్రామంలో కల్వర్ట్ నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో వర్షంలో తెగిపోయిన రోడ్డును పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్ మాట్లాడుతూ కాశిరెడ్డి గూడ గ్రామం నుంచి చింతగూడెం గ్రామానికి వెళ్లే దారి మధ్యలో కల్వర్టు నిర్మించాలని గతంలో పడ్డ వర్షానికి రోడ్డు నిర్మాణం ప్రమాదంగా మారిందని వెంటనే పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామంలో గుంతల మాయమైన ప్రమాదాలకు కారణం అవుతున్న రోడ్డు ను మరమ్మత్తులను చేసి రోడ్డుమీద విస్తరణ పనులను చేపట్టాలన్నారు లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల పంచాయతీరాజ్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఎం నాయకులు మాజీ ఉపసర్పంచ్ అర్జునమ్మ నాయకులు వెంకటేష్ మల్లారెడ్డి శివ కుమార్ సత్యం శ్రీకాంత్ రెడ్డి జగన్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ పాత్రికేయ మిత్రులు దాదే వెంకట్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ జూన్ 7(ప్రజా జ్యోతి ) కూకట్ పల్లి** సీనియర్ పాత్రికేయ మిత్రులు దాదే వెంకట్ పుట్టినరోజు సందర్భంగా భాగ్యనగర్ లో సీనియర్ పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేయించి, శాలువతో సత్కరించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, గింజుపల్లి వేణు, తెల్ల హరికృష్ణ, ఎడ్ల రంజిత్, రిషి రాజు, మారుతి సాగర్, అనిల్, సత్య, శ్రీధర్ తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు వెంకట్ మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



**కేశంపేట జూన్ 7 ప్రజా జ్యోతి** కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిప్యూటీ డిఎంహెచ్వో విజయలక్ష్మి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు ఆసుపత్రిలో సిబ్బంది లేకపోవడం ఉన్న కొద్దిమంది సమయపాలన పాటించకపోవడం రోగులు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె సూచించారు ఆస్పత్రిలో ఒక డాక్టర్ ఉన్నందున రోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయని త్వరలో మరో డాక్టర్ని నియమించినట్లు ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి వెంకట్ రెడ్డి శివాజీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

## – భువనగిరి పార్లమెంటు సభ్యులు ఛామల కిరణ్ కుమార్ రెడ్డి




**కూకట్ పల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** 47 వ జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2024 రెండవ రోజు పోటీలలో భాగంగా కేరళ, రాజస్థాన్ లీగ్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, జాతీయ త్రో బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామన్ సాహ్ని, తెలంగాణ త్రో బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చుని, క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కృష్ణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, ఉపాధ్యక్షులు కృష్ణ రాజపుత్, చిత్ర షినోయ్, శ్వేతా రెడ్డి, కోశాధికారి జమీల్, కోచ్ లు, జాతీయ రిఫరీ బోర్డు, మరియు దేశంలోని 26 రాష్ట్రాలకు సంబంధించిన త్రో బాల్ జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**(తలకొండపల్లి జూన్7/ ప్రజా జ్యోతి)** తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య కూతురు యశోద నిన్న సాయంత్రం మృతి చెందింది విషయం తెలుసుకున్న బిఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ 3,000 మూడు రూపాయలు ఆర్థిక సహాయ అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, పెంటయ్య గౌడ్, శ్రీశైలం, రవి, బాల్ చెన్నయ్య జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకురు ప్రభాకర్ రెడ్డి ఆర్థికసాయం



**తలకొండపల్లి జూన్7/ ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ వాడ్యాల జంగయ్య కూతురు యశోద అనారోగ్యంతో రాత్రి చనిపోవడం జరిగింది ఇట్టి విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్నా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దాహన సంస్కారాల కోసం 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, వద్దే రాజు,బి ఎల్ ఎ పుల్లజాల విష్ణు,వద్దే జంగయ్య,దూల్ల మైసయ్య,బాల్ చెన్నయ్య, నరసింహ,జంగయ్య, చందు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలోనే ఉంటా.. ప్రజల కోసం పని చేస్తా..

– ఆరు గ్యారంటీలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

– కాంగ్రెస్ హయాంలోనే అమరవీరులకు గుర్తింపు – మహిళలకు, నిరుపేదలకు పథకాల వర్తింపు

– ఎంపీగా ఓడినా ప్రజల కోసం పనిచేస్తా – పట్నం సునీత మహేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని వికారాబాద్ జెడ్పి చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సునీత మహేందర్ రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి తనకు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని వారికి నేను రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులే వారి ఓట్లు బిజెపికి వేయించారని అందు మూలంగానే తాను పరాజయం పాలయానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ రాని బిజెపి ఎలా గెలుపొందుతుందని అన్నారు. ఇక బిఆర్ఎస్ శకం ముగిసిపోయిందని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మేలు జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలను ఆదుకుంటారని అన్నారు. ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల హామీని నిలబెట్టుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తాను ఎంపీగా ఓడిపోయినప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటాను... ప్రజల సమస్యల కోసం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, ప్రజలకు సేవ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. నిరుపేదలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి, బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కే రమేష్, రజిత ,జోజమ్మ, అరవింద్ రెడ్డి, మేకల మైకల్అబ్దుల్ బాకీ, శేఖర్ ఎక్స్ కౌన్సిలర్, శైలేష్ యాదవ్, పొడుగు అప్పారావు, ఫణి కుమార్, మాజీ అధ్యక్షుడు రాజేందర్, ఆసిఫ్ ,బాబ్జి కుమార్, బచ్చు మల్లి, రవికుమార్, నితీష్ గౌడ్, లుంగీ రాజు, సంధ్య, సుందరి, లక్ష్మీ అరవింద, సాయి తేజ గౌడ్ పొన్నం, రేణుక, విజయలక్ష్మి ,సుకన్య, తదితరులు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో కలిశారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయ మిత్రులు దాదే వెంకట్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి,, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయ మిత్రులు దాదే వెంకట్ పుట్టినరోజు సందర్భంగా భాగ్యనగర్ కాలనీ లో సీనియర్ పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేయించి, శాలువతో సత్కరించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, గింజుపల్లి వేణు, తెల్ల హరికృష్ణ, ఎడ్ల రంజిత్, రిషి రాజు, మారుతి సాగర్, అనిల్, సత్య, శ్రీధర్ తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు వెంకట్ మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

## మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలో చేదించిన బాలానగర్ పోలీసులు




**బాలానగర్, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పదేళ్ళ ఓ బాలుడు మిస్సింగ్ కలకలం రేపింది. సమాచారం అందుకున్న బాలానగర్ సీఐ నవీన్ కుమార్ వెంటనే స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలోనే బాలానగర్ పోలీసులు ఛేదించారు. బాలానగర్ సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని ఏపీహెచ్ బి కాలనీ లో నివాసముండే ఎలిమినేటి రాజశేఖర్ రెడ్డి కుమారుడు ఎలిమినేటి కృతిక కళ్యాణ్ రెడ్డి (10), గురువారం సాయంత్రం ఆడుకుంటానని ఇంటి నుంచి వెళ్ళిన పదేళ్ళ బాలుడు కనిపించకుండా పోయాడు. దీంతో బాలుని తల్లిదండ్రులు పోలీసులకు కంప్లైంట్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ పుటేజ్ ఆధారంగా గాలింపు చేపట్టారు. సైకిల్ పై గండిమైసమ్మ వైపు వెళ్లినట్లు గ్రహించిన పోలీసులు, కేసును కొద్దీ గంటల్లో చేధించి, బాలుని క్షేమంగా తల్లిదండ్రులు అప్పగించారు. బాలుని కుటుంబసభ్యులు క్షేమంగా తమ కొడుకును అప్పగించినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డివిజన్ అభివృద్ధి కోసమే అధికార పార్టీలోకి వచ్చా

– వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు

– చట్టపరమైన చర్యలకు సిద్ధం – జక్కపై కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఫైర్



**మేడిపల్లి జూన్7 ప్రజాజ్యోతి** కేవలం డివిజన్ అభివృద్ధి కోసమే అధికార పార్టీలోకి వచ్చానని పీర్జాదిగూడ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్ నాయక్ అన్నారు.శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ మేయర్ అతని అనుచర వర్గం కావాలనే తనను వ్యక్తిగతంగా దూషిస్తూ టార్గెట్ చేస్తున్నారని అన్నారు.గురువారం మేయర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తనపై వ్యక్తిగత దూషణలు చేశారని, సమాజిక మద్యమాలలో తనను చులకన చేసే విధంగా మేయర్ వర్గం వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని అది మంచి పద్ధతి కాదని హితవు పలికారు.తనపై వ్యక్తిగత విమర్శలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునటనని హెచ్చరించారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు సేవా పతకాలు

– భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించాలి: సీపీ అవినాష్ మహంతి ఐపీఎస్






**శేరిలింగంపల్లి, జూన్07 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు విధినిర్వహణలో ఉత్తమ సేవలను కనబరిచిన పోలీసు సిబ్బంది సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., చేతులమీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., మాట్లాడుతూ..ముందుగా సేవా పతకాలను అందుకున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు. ప్రజా రక్షణ, విధి నిర్వహణలో అసమాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందిని గుర్తించడానికి ప్రతీ సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాలను అందజేస్తాయన్నారు.2023 సంవత్సరానికి గాను ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 75 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసినట్టు తెలిపారు. వీటిలో మహోన్నత సేవా పతకాలు%–%3,ఉత్తమ సేవా పతకాలు%–%18, సేవా పతకాలు%–%54 మందికి అందజేసినట్టు వివరించారు.ఈ పతకాలు అందుకున్న వారిలో కానిస్టేబుల్ నుంచి డీసీపీ ర్యాంక్ వరకూ ఉన్నారు.ఉత్తమ సేవా పతకాలు అందుకున్న వారిలో రోడ్ సేఫ్టీ డీసీపీ ఎల్ సి నాయక్,బాలానగర్ లా అండ్ ఆర్డర్ ఏసీపీ హనుమంత రావు ఉన్నారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావంతో, మంచి ప్రతిభ కనబర్చి,ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలన్నారు. అలాగే, పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్ఠలు వచ్చేలా విధులు నిర్వహించాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించి, మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. పతకాలు అందుకోవడం వల్ల సిబ్బందిలో ఉత్సాహం పెరుగుతుందన్నారు. తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తారన్నారు.ఇతర సిబ్బంది కూడా పతకాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయెల్ డేవీస్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ కె. నరసింహ, డీసీపీ ఈఓ డబ్ల్యూ కె. ప్రసాద్, ఉమెన్ %ౘ% చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, ఎస్‌బి డీసీపీ సాయిశ్రీ, డీసీపీ రోడ్ సేఫ్టీ ఎల్ సి నాయక్, ఎస్ఓటిక డీసీపీ డి.శ్రీనివాస్, ఏడీసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ జె ఎస్‌కె షమీర్,ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## హరిబాబు యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బెరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్07 (ప్రజాజ్యోతి):** పుట్టినరోజు సందర్భంగా జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ని కలిసి ఆశీర్వాదం తీసుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. గోకుల్ కృష్ణ ఫౌండేషన్ అప్డేట్ వ్యవస్థాపకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి డప్పుకొట్టు హరిబాబు యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేది రామచందర్ యాదవ్.ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. హరి బాబు యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా వందేళ్లు పుట్టినరోజులు పూర్తి చేసుకోవాలని మరిన్ని అత్యున్నత శిఖరాలని అధిరోహించాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని మానవ సేవయే మాధవసేవగా పరమావధీగా పరిగణించాలని అన్నారు. పుట్టినరోజు వేడుకల్లో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, డైరెక్టర్ పెద్దరాజు మధు, రాజేష్, పవన్, కృష్ణ, రాము జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ట్రాక్టర్ అదుపుతప్పి గొర్రెల కాపరిని ఢీకొనడంతో ఒకరు మృతి





అచ్చంపేట జూన్ 7 ప్రజా జ్యోతి ట్రాక్టర్ రోడ్డుపై వెళు న్న సమయంలో అదుపుతప్పడంతో పక్కనే ఉన్న గొర్రెల కాపరిని ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి శుక్రవారం మైలారం గ్రామ సమీపంలోని అడ్డం దొంక రోడ్డు మలుపు వద్ద, అంబగిరి గ్రామానికి చెందిన హరిలాల్ ట్రాక్టర్ డ్రైవర్ అంబగిరి నుండి అచ్చంపేట వైపుకు వెళుతుండగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న మేకల కాపరి కటికర్ల చంద్రయ్య(40)ను ఢీకొట్టడంతో,రోడ్డుపక్కల కాలువలో ట్రాక్టర్ మరియు మేకల కాపరి పడిపోగా మేకల కాపరి అక్కడి కక్కడే మృతి చెందాడు, మృతునికి భార్య అలివేల మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనపై బాధితులు బలుమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఆకస్మాత్తుగా గొర్రెల కాపరి చంద్రయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు పర్యంతమయ్యారు మైలారం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి బల్మూరు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రేనయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కాసం వెంకటేశ్వర్లును కలిసిన చేవెళ్ల బిజెపి నాయకులు





చేవెళ్ల జూన్ 07(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండల బిజెపి నాయకులు శుక్రవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కృషిచేసిన నాయకులకు కార్యకర్తలను అభినందించారు. రానున్న రోజుల్లో నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితో పని చేయాలన్నారు. చేవెళ్లలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి, వైభవ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బండారి శేఖర్ రెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి,అశోక్, అభిలాష్, మధుసూదన్ రెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, జయసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం

### - ఎంపీపీ కొప్పు సుకన్య భాష అధ్యక్షతన సమావేశం



యాచారం, జూన్ 07 (ప్రజాజ్యోతి): మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఎంపీడీవో నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ముందు ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో గ్రామపంచాయతీలో వెంచర్లు, పంచాయతీ కార్మికుల వేతనాలు, విద్యుత్ సరఫరా తీరు, గ్రామాల్లో మంచినీటి సరఫరా, ఇతర సమస్యలను పలువురు ప్రజా ప్రతినిధులు లేవదీశారు. సర్పంచుల పదవి కాలం ముగిసి నాలుగు నెలలు అవుతున్న గ్రామాల్లో సమస్యలను పట్టించుకోవడంలేదని కొందరు ప్రత్యేక అధికారులు వెంచర్లకు మాత్రం అనుమతులు ఇస్తున్నారని పేదవాళ్లు ఇల్లు కట్టుకోవడానికి మాత్రం అనుమతులు ఇవ్వడం లేదని పనితీరు మార్చుకోవాలని అన్నారు. వెంచర్లలో 10 శాతం భూములను గుర్తించి ఖచ్చితంగా బోర్డ్ ఏర్పాటు చేయాలని ఎంపీపీ అన్నారు. మూడు నెలలుగా పంచాయతీ సిబ్బందికి జీతాలు లేవని అలాగే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ పనుల విషయమై ముడుపులు చెల్లించిన వారికే పనులు చేస్తున్నారని పేదవారికి మాత్రం పనులు చేయడం లేదని విద్యుత్ సరఫరాలో తరచుగా కోతలు ఎందుకు జరుగుతున్నాయో ప్రశ్నించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. మాజీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో 18 గ్రామాలకు హై మాస్ట్ లైట్లు మంజూరయ్యాయని ఇందుకు పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు తీర్మానాలు అందజేయాలని సూచించారు. ప్రజలు గ్రామాల్లోని పల్లె దవఖాన వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా జనాభాకు అనుగుణంగా మిషన్ భగీరథ నీటి సరఫరా పరిమాణాన్ని మరింత పెంచాలని సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ సూచించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డీఏఓ గీతారెడ్డి



యాచారం, జూన్ 07 (ప్రజాజ్యోతి): జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణం ఆగ్రో రైతు సేవ కేంద్ర సందర్శనతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని యూరియా ఇతర ఎరువుల రిజిస్టర్ లను నిల్వ ఉన్న ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో పంట పొలాలను సేద్యం చేసుకునే రైతుల అవసరాల నిమిత్తమై సకాలంలో విత్తనాలు, అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. వానాకాలం సమీపిస్తున్న వేళ రైతులు విత్తనాల కొనుగోలులో తగిన జాగ్రత్తలు పాటించాలని పంట సాగు పూర్తయ్యే వరకు విత్తన రకం, కొనుగోలు రైతు పేరు, పూర్తి వివరాలతో ఇచ్చిన రశీదులను భద్రపరుచుకోవాలని సూచించారు.

## చామల కిరణ్‌కు శుభాకాంక్షలు: విపి డానియల్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎం.పీ గా భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించిన శుభ సందర్భంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక అభినందనలు వి పి డానియల్ తో పాటు పాస్టర్స్ ఫెలోషిప్ తుంగతుర్తి కమిటీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారిని ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో మండుల బాబురావు జనరల్ సెక్రెటరీ రమేష్ గౌరవ సలహాదారులు వేముల చైర్మన్ కే లోతు చంద్రశేఖర్ స్వామి దాసు సీమోను విజయ రాజు వాటం సామేలు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

### - ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్

### - అబ్దుల్లాపూర్మెట్‌లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట



ఇబ్రహీంపట్నం, జూన్ 07 (ప్రజాజ్యోతి): అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ అబ్దుల్లాపూర్మెట్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరుతూ కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ బడులకు ఉన్న తేడాను వివరిస్తూ తమ పిల్లల విద్యాభ్యాసం కోసం ప్రభుత్వ బడులు మాత్రమే ఉత్తమమని తల్లిదండ్రులకు వివరించడంతోపాటు బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ బడుల్లో చేర్పించడంతో లభించే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, ఎంఈఓ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, మండల కో- ఆప్ గౌస్ పాషా, మేడిపల్లి వెంకటేష్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య

### - డాక్టర్ రాజ్యలక్ష్మికి వినతి అందజేసిన ఆశా వర్కర్లు

యాచారం, జూన్ 07 (ప్రజాజ్యోతి): ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలోని పీహెచ్సీలో వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మికి శుక్రవారం సిఐటియు జిల్లా సహా కార్యదర్శి పి. బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు వినతి అందజేశారు. అనంతరం బ్రహ్మయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఎన్నో ఏళ్ల తరబడి నుంచి పనిచేస్తున్నారని ప్రభుత్వ నిర్ణయించిన ఆరోగ్య భద్రత శిక్షణ శిబిరాల్లో శిక్షణ పొందారని ఆశలకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్య కల్పనతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశలకు నష్టం కలిగించే పరీక్షల నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ. 18 వేలు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అన్నారు. ఇన్సూరెన్స్ రూ. యాభై లక్షల చెల్లిస్తూ సర్క్యులర్ జారీ చేయడంతో పాటు ఆశ వర్కర్ల ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముక్తాబాయి, సుశీల, బాలమణి, అలివేలు, స్వరూప తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.



# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకుందాం

- వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య
- ఈనెల 10న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి
- ఉపాధి హామీ కూలీలతో సదస్సు కరపత్రాలు విడుదల



**యాచారం, జూన్ 07 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం ఈ నెల 10 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య పిలుపునిచ్చారు. కొత్తపల్లిలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలతో కలిసి కెవిపిఎస్ మండల అధ్యక్షులు కె. జగన్, అంజయ్య సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. అంజయ్య మాట్లాడుతూ.. సమావేశంలో ముఖ్య అతిధులుగా సీతక్క, గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు బి వెంకట్ ఇతరులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలకు అనుకూలంగా ఉన్న చట్టాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చిందని ఉపాధి హామీ చట్ట పరిరక్షణకై జరిగే రాష్ట్ర సదస్సులో కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కేజీబీవీ, యుఆర్ఎస్ నాన్ టీచింగ్ వర్కర్స్ కనీస వేతనాలను రూ" 27 వేలకు పెంచాలి

- డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముందు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ ధర్నా






**వికారాబాద్ ప్రతినిధి 07(ప్రజా జ్యోతి)** గత పది సంవత్సరాలుగా బీ ఆర్ఎస్ పాలనలో కేజీబీవీ నాన్ టీచింగ్ మహిళా కార్మికులు అనేక అవస్థలు పడ్డారని,వాళ్ళని విస్మరించారని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ" 27 వేలుగా నిర్ణయించి,పర్మినెంట్ చేయాలని కేజీబీవీ,యుఆర్ ఎస్ నాన్ టీచింగ్ వర్కర్స్ డైరెక్ట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ స్టేట్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా లో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ పాల్గొని డిమాండ్ చేశారు.గత కేసీఆర్ బీఆర్ఎస్ పాలనలో కార్మికులు ముఖ్యంగా కాంట్రాక్ట్ %ఆ%ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు అందులో కేజీబీవీ నాన్ టీచింగ్ మహిళా వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావని,లేచిన కానుండి నిద్రపోయేవరకు కేజీబీవీ లలో గొడ్డు చాకిరీ చేస్తూ,పనిభారంతో నలిగిపోతున్నారని,కేజీబీవీ, యుఆర్ఎస్ వర్కర్ ల పట్ల ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరించడంతో అనేక ఆర్ధిక,మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం నాడు హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముందు కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్(ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు.అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్లయ్య బట్టు కు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్,తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంటా నాగయ్య,వై. గీతా లు మాట్లాడుతూ....... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలు పూర్తయిందన్నారు,ఈ కాలంలో రాష్ట్రంలో ఉన్న అనేక రంగాల కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న ఏ సమస్యను పరిష్కరించడానికి పూనుకోలేదని,ఎన్నికల ముందు కార్మికులకు అనేక హామీలను ఇచ్చిందని,వాటి పరిష్కారం కోసం ఏమాత్రం కృషి చేయలేదని అన్నారు. రాష్ట్రంలో 75 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ జీ ఓ లు గత దశాబ్దానికి పైగా పెండింగ్ లో ఉన్నప్పటికి వాటిని గెజిట్ రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కార్మికుల ప్రస్తుత వేతనాల కంటే చాలా తక్కువగా నిర్ణయించారని, తక్షణమే వాటిని సవరించాలని అన్నారు.కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని,కేజీబీవీలలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కు వేతనాలు రూ " 27 వేలకు పెంచాలని,పర్మినెంట్ చేయాలని,పనిభారం, వేధింపులను ఆపాలని కోరారు. డ్యూటీలు చేసి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో అనేకమంది కార్మికులు ప్రమాదానికి గురై చనిపోయారని వారి కుటుంబానికి ఎలాంటి బెనిఫిట్స్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నెలలో ఒక్కరోజు కూడా నాన్ టీచింగ్ వర్కర్స్ కు సెలవులు ఇవ్వకపోవడంతో మానసికంగా, శారీరకంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరికి వీక్లీ ఆఫ్ లు నిర్దిష్టంగా అమలు చేయాలని అన్నారు. పార్ట్ టైం ఉద్యోగులైన క్రాఫ్ట్, కంప్యూటర్లకు అతి తక్కువ వేతనాలు ఉన్నాయని వీరితో ఫుల్ టైం పనిచేయించుకుంటూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. అకౌంటెంట్లకు టిఎ, డిఎ లు ఇవ్వాలని సీనియర్ అసిస్టెంట్ లుగా గుర్తించాలని, ప్రతి పాఠశాలకు కేర్ టేకర్ ను ఒక వెహికల్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలను ఆఫ్ గ్రేడ్ చేసిన తర్వాత వర్కర్స్ ను నియమించకపోవడంతో అధిక పని భారం పడి వర్కర్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. స్వీపర్ ,స్కావెంజర్ లకు బ్లౌజులు, మాస్కులు తదితర రక్షణ పరికరాలు ఇవ్వాలని, ఏఎన్ఎం లకు మూడు రోజుల నైట్ డ్యూటీలు రద్దు చేయాలని అన్నారు.పి ఎఫ్,ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించి,ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఫీయా, లక్ష్మి, అనిత, స్వర్ణ, సరళ, అరుణ, అంజమ్మ, అలివేలు, జాని బేగం, పద్మ, నాగమణి, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రాజెక్ట్ పరిహారం కేసు'లో కోర్టుకు హాజరైన పట్టణ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు

- అక్రమ కేసులతో ఒరిగేది ఏమీ లేదు - సాధించుకోవడానికి ఉద్యమమే సరైనది
- తెలంగాణ రాష్ట్ర సాధన అందుకు నిదర్శనం



**హుస్నాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి):** గౌరవెల్లి ప్రాజెక్ట్ పరిహారం విషయంలో నమోదైన కేసు నిమిత్తం శుక్రవారం పట్టణంలోని కోర్టుకు పట్టణ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. అక్రమ కేసులతో ఒరిగేది ఏమీ లేదని, సాధించుకోవడానికి ఉద్యమమే సరైనది తెలంగాణ రాష్ట్ర సాధన అందుకు నిదర్శనం అని స్థానిక కోర్టుకు హాజరైన కాంగ్రెస్ పట్టణ ప్రజాప్రతినిధులు అక్కు శ్రీనివాస్ కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, కోమటి సత్యనారాయణ, వల్లపు రాజు, పున్న సది, వెన్న రాజు, బంక చందు, బూరుగు కిష్ట స్వామి, శంకర్ రెడ్డి లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గండిపల్లి, గౌరవెల్లి రిజర్వాయర్ కు సంబంధించిన నిర్వాసిత రైతులకు రావలసిన పరిహారం అడిగినందుకు లాటి చార్జ్ చేసి విచక్షణారహితంగా మహిళలని కూడా చూడకుండా కొట్టిన అప్పటి ప్రభుత్వం వారికి అండగా నిలిచిన ప్రతిపక్ష నాయకులమైన మమ్మల్ని అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ లో సర్వస్వం కోల్పోయిన రైతులు, రైతు కుటుంబాలకు అన్ని విధాలుగా పరిహారం అందాలని వారికి అండగా నిలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. న్యాయ సహాయం అందిస్తున్న పట్టణ సీనియర్ న్యాయవాది చిత్తారి రవీందర్, సుంకే రాజశేఖర్ అలాగే బెయిల్ ఇచ్చిన బంక లక్ష్మి, బోనాల అనూష లకు ధన్యవాదాలు తెలిపారు.

# బడీడు పిల్లలు..బడిలో ఉండాలి

- బడిబాటపై మండల విద్యాధికారి సమీక్షా



**పాపన్నపేట,జూన్ 07(ప్రజాజ్యోతి):** బడీడు పిల్లలు బడిలో ఉండాలని మండల విద్యాధికారి నీలకంఠం పేర్కొన్నారు.బడిబాట కార్యక్రమంపై మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,అధికారులతో కలిసి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యబోధన ఉంటుందన్నారు.బడి బయట పిల్లల సంఖ్య తగ్గించాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు.ఇందులో భాగంగా తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం,స్థానిక ఎస్ఐ నరేష్,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



**సిర్గాపూర్ జూన్ 07(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో శుక్రవారం జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యశ్వంత్, భూమయ్యా రెండవ రోజు బడి-బాట కార్య క్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని అన్నారు. ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సొంత గూటికి దర్మారం నాయకులు

**జగదేవపూర్, జూన్ 7(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండలం ధర్మారం యువజన నాయకులు ధర్మారం గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు రతన్ యువకుడు బత్తుల పరమేష్ లు మాజీ యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ అద్యక్షులు తీగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారు తమ మాతృ సంస్థలోకి చేరడం చాలా శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కోల్చరం మండల కాంగ్రెసు పార్టి అధ్యక్షుడు పీఏసీఎస్ చైర్మెన్ మల్లేశం గౌడ్ గోవర్ధన్ లు పాల్గొన్నారు.



# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



**అల్లాదుర్గం జూన్ 07 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. అల్లాదుర్గం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తనిఖీ చేశారు. సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని సూచించారు. గత మూడు రోజులుగా జొన్నలు కొనుగోలు కేంద్రం వద్ద రైతులు పడిగాపులు ఉ ఒడడంతో అధికారులు స్పందించి గురువారం జొన్నల కొనుగోలు ప్రారంభించారు ఈ నెల 10 వరకు మిగిలిన ధాన్యాన్ని విక్రయించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏడిఏ రాంప్రసాద్. రాజేష్, ఏఈఓ మహేష్, నవీన్ తదితరులు ఉన్నారు

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పించాలి..!

టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు, డాక్టర్ తనుగుల జితేందర్ రావు



**అల్లాదుర్గం జూన్ 07 (ప్రజాజ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీ.వై.జె.ఎఫ్ యూనియన్ సభ్యుల పిల్లలకు వారు చదివే ఆయా ప్రాంత ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇందులో భాగంగా డాక్టర్ జితేందర్ రావు ఆదేశానుసారం శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోనే కాకుండా యావత్ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ సమస్యలపై పోరాటం సాగిస్తున్నారని అన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టులపై ప్రభుత్వానికి సానుకూల దృక్పథం ఉందని అన్నారు.ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల విషయంలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడం సమంజసమే అని అన్నారు.జిల్లాలోని ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలతో త్వరలోనే చర్చించి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు స్పందించి జర్నలిస్టుల పిల్లల ఫీజుల విషయంలో సానుకూలంగా స్పందిస్తారనీ ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిని కలిసిన వారిలో టీ.వై.జె.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడపతి రాజశేఖర్,టీ.వై.జె.ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ టీ. వెంకటేష్,టీ.వై.జె.ఎఫ్ పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పట్లోళ్ల హరీష్ రెడ్డి,టీ,వై,జె,ఎఫ్ పటాన్చెరు మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ అంగన్వాడీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం

**సిర్గాపూర్ జూన్ 07(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీ టీచర్స్,విద్యార్థులు శుక్రవారం గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ పార్వతి మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలందరూ పాఠశాలల్లో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– ఎంపిపి బాలేషం గౌడ్



**జగదేవపూర్, జూన్ 7(ప్రజాజ్యోతి):** వానకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని,అలాగే తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ జాగ్రత్తలు పాటించాలని ఎంపీపీ బాలేశం గౌడ్ తెలిపారు. జగదేవపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ బాలేశంగౌడ్ అధ్యక్షతన మండల సాదారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వివిధ శాఖల అధికారులు వారి నివేదికలను సభలో చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ బాలేశం గౌడ్ జెడ్పి టిసి సుధాకర్ రెడ్డి పీఏసీఎస్ చైర్మెన్ ఇంద్రసేన రెడ్డి , ఎంపిటీసిలు మాట్లాడుతూ అందరి సహకారంతోనే మండల అభివృద్ధికి కృషి చేశామన్నారు.గడిచిన 5 సంవత్సరాల్లో పార్టీలకు అతీతంగా మండల సమావేశాలు సజావుగా నడిపించి మండల అభివృద్ధికి సహకరించామన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారు క్రిష్ణమోహన్, ఎంపిడిఓ యాదగిరి, ఎంపిఓ శ్రీనివాస్ వర్మ, ఎంపిటీసిలు లు కవిత, రమ్య, మంజుల, స్రవంతి, మహేందర్ రెడ్డి, కిరణ్ గౌడ్, మహేష్ , వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

– సెగ్మెంట్‌లో జబ్బు పడ్డ ప్రతి వ్యక్తికి వైద్యం ఉచితంగా అందాలి

– మందుల కొరత లేకుండా చూడాలి – అన్ని రకాల పరీక్షలు ప్రభుత్వ దవాఖానాలో చేయాలి

– సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు – జిల్లా వైద్యాధికారుల సమీక్షా సమావేశం

– మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రజాజ్యోతి :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ వైద్య సిబ్బందికి సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా వైద్యాధికారులతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు కట్టడి చేయాలని జిల్లా అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గంలో జబ్బు పడ్డ ప్రతి వ్యక్తి ఉచితంగా వైద్యం అందాలన్నారు. మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. తన సొంత నిధులతో జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్ కేటాయిస్తానని అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే అంబులెన్స్ కూడా త్వరలో ఇప్పిస్తానని తెలిపారు. మందులో అందుబాటులో ఉండాలని , అన్ని రకాల పరీక్షలు ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించాలన్నారు.ప్రతి ప్రభుత్వ హాస్పిటల్లో తాగునీటి ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు వానకాలం లో వ్యాధులు సదలకుండా అప్రమత్తంగా ఉండాలని జ్వరం లక్షణాలు లాంటివి కనబడితే ఆందోళన గురికాకుండా ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ ఉన్న ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేయాలన్నారు. మండలాలవారీగా వైద్యాధికారులతో ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ వానకాలం వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తం గా ఉండాలన్నారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, వైద్యులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలు బడిలో చేరాలి

– తిమ్మక్కపల్లి ప్రధానోపాధ్యాయులు హనుమాన్ దాస్

**రాయపోల్, జూన్ 7(ప్రజాజ్యోతి):** రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామంలో శుక్రవారం ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు హనుమన్ దాస్ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడిబాట బ్యానర్ పట్టుకుని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమాన్ దాస్ మాట్లాడుతూ గ్రామంలో బడీడు పిల్లలంతా బడిలో చేరాలని కోరారు. ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య, ఉచితంగా దుస్తులు, నోట్ పుస్తకాలు, మద్యాహ్న భోజనం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు రేణు మానస , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లింగాయపల్లి శ్యామల , విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# దౌల్తాబాద్ మండల కేంద్రంలో సాధారణ సర్వసభ్య సమావేశం

– రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

– ఎంపీపీ గంగాధరి సంధ్య రవీందర్




**దౌల్తాబాద్ రాయపోల్ జూన్ 7 ప్రజా జ్యోతి:** వర్షాకాలం ప్రారంభం కావడంతో రైతులకు విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచి ఇబ్బందులు రాకుండా చూడాలని ఎంపీపీ గంగాధరి సంధ్య రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు మాట్లాడుతూ జనుము 50 క్వింటాలు జీలుగు విత్తనాలు 134 క్వింటాలు ఇప్పటివరకు రైతులకు అందజేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఎంపీటీసీలు ఇటీవల చేసిన పనులకు బిల్లులు ఇప్పించాలని కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా వచ్చేలా చూస్తామని పేర్కొన్నారు. వర్షాకాలం లో ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఐదు సంవత్సరాల పదవి కాలంలో తమకు సహకరించిన ప్రజా ప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఎంపీఓ సయ్యద్ గఫూర్ ఖాద్రి, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.